వరంగల్, జూన్ 22: రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకు వచ్చిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. ఈనెల 3వ తేదీ నుంచి 16వ తేదీ వరకు గ్రామాల్లో సదస్సులు నిర్వహించగా 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా పైలట్ మండలం బుగ్గారం మినహా మిగిలిన మండలాల్లో 37,931 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కొన్ని మాత్రమే ఇప్పటివరకు ఆన్‌లైన్ అయ్యాయి. కాగా భూ భారతి అమలు కోసం సర్వేయర్ల శిక్షణ కొనసాగుతోంది. భూ భారతి అమలు కోసం గ్రామ పరిపాలన అధికారుల నియామకం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా పూర్వ వీఆర్‌వో, వీఆర్‌ఏలకు అవకాశం కల్పించి గత నెల 25న రాత పరీక్ష నిర్వహించింది. 149 మంది అభ్యర్థులకు గాను 142 మంది పరీక్షకు హాజరయ్యారు. కాగా ఇందులో అర్హత సాధించిన వారికి ఇప్పటివరకు నియామక పత్రాలు అందించలేదు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్ అయిన తర్వాత అర్జీల ఆధారంగా ఇరుగు పొరుగు రైతులకు నోటీసులు ఇచ్చి సర్వేయర్లు సర్వే చేస్తారు. ఆ తర్వాత తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ లాగిన్‌లో సమాచారం ఉంటుంది. తహసీల్దార్, ఆర్డీవోలకు కూడా డిజిటల్ సంతకం అవకాశం ఇచ్చారు. అన్నీ సవ్యంగా ఉంటే పాస్ పుస్తకంతో పాటు మ్యాప్ కూడా ఇవ్వనున్నారు. దరఖాస్తులను రెవెన్యూ సిబ్బంది ఏ రోజుకారోజు కలెక్టర్‌కు నివేదించారు. సమస్యల వారీగా నివేదిక రూపొందించి సీసీఎల్‌ఏకు పంపించారు. సదస్సుల్లో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని పర్యవేక్షించారు.


ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 23-06-2025 పేజీలు : 5


# దరఖాస్తుల వెల్లువ.




# రేషన్ పంపిణీపై విజిలెన్స్

### మూడురోజులుగా ఉమ్మడి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు

### మూడు నెలల బియ్యం పంపిణీపై ఆరా

### గోదాములు, రేషన్‌దుకాణాల్లో అధికారుల తనిఖీలు

వరంగల్, జూన్ 22: వర్షాకాలంతోపాటు ప్రకృతి విపత్తుల దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉం డేందుకు మూడు నెలల రేషన్ (ఆహారభద్రతా కార్డులు) బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. రేషన్ బియ్యం పంపిణీపై ప్రభుత్వం నిఘాను ఏర్పాటుచేసింది. కేంద్ర ప్రభు త్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి..., జిల్లా అధికారులను సమాయత్తంచేసింది. జూన్, జూలై, ఆగస్టు నెలల రేషన్ బియ్యాన్ని జూన్ 25లోగా పంపిణీ చేయాలని తగిన చర్యలు చేపట్టింది. ఈ మేరకు అన్ని రేషన్‌షాపులకు బియ్యాన్ని సరఫరా చేసింది. ప్రభుత్వం



పంపి ణీ చేస్తున్న బియ్యం సక్రమంగా పేదలకు అందుతున్నాయా? లేదా అని నిఘా పెట్టింది. రాష్ట్ర విజిలెన్స్ అధికారులు ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా సివిల్‌సప్లయ్ బియ్యం పంపిణీపై తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## రైతు భరోసా నిధులు విడుదలతో రైతుల కళ్ళలో ఆనందం

**-కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్.**



**బయ్యారం,జూన్ 22.** ప్రజా జ్యోతి:మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఖరీఫ్ పంటల ప్రారంభంలోనే అన్నదాతల కళ్ళలో ఆనందం నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వానాకాలంలో సాగుకు సిద్ధమవుతున్న సమయంలో రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందని అన్నారు.రైతు భరోసాతో విత్తనాలు,ఎరువులు ఇతర సాగు అవసరాలు తీరుతాయని దీనితో రైతుల అవసరాలకు మేలు చేసిన వారయ్యారని అన్నారు.రైతుల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తూ,భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చబోతున్నారని అన్నారు.

## రాఘవరెడ్డిపేట మావురాల ఎల్లమ్మ తల్లి గుడికి విరాళం



**టేకుమట్ల జూన్ 22 ప్రజాజ్యోతి న్యూస్:**
టేకుమట్లమండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలోశ్రీ మావురాల ఎల్లమ్మ తల్లి దేవాలయం అభివృద్ధి కోసం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ వాస్తవ్యులు కాల్వ గంగమ్మ మధునయ్య,లక్ష్మి అంజయ్య వారి పిల్లలు కృష్ణతేజ,విష్ణుతేజ,రూ"1,00,016 ఒక లక్ష పదహారు రూపాయలు విరాళంగా ఇచినారు.వారికి మావురాల ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ అభివృద్ధి కమిటీ,గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసినారు.

## భూపాలపల్లిలో జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,జూన్ 22:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అపోలో ఫార్మసీ 2వ అంతస్థులోని కిక్ బాక్సింగ్ అకాడమీ హాలులో కిక్ బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ ( కరాటే ) ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, మాజీ కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం కిక్ బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పోటీలలో 50 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నట్లు కాండిటెడ్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. పాయింట్ ఫైటింగ్, లైట్ కాంటాక్ట్ విభాగంలో ఎం. విధ్వన్, బి నిహాన్, బి లవణ్, ఇ నితిన్, ఇ కృతిక్, కె కౌశిక్, పి తనీష్, రాజన్ బాబు, హిమాన్ష్, బి మాగ్న్య, టి హరిణి, పి అవిక, ఎస్ నివేదన, బి ఆరాధ్య, బి ధృతిపర్ణిక, ఎం విధిష దేవి, సాదృశ్య, సాయి, ఎన్ అధ్య, ఎస్ సంజన శ్రీ, కె హరిణిలు గెలుపొందినట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు మహబూబ్ నగర్ లో జరిగే తెలంగాణ రాష్టస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో జయశంకర్ జిల్లా తరుపున పాల్గొంటారని ఈ సందర్భముగా శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్లు మాస్టర్స్ జి అశోక్, కె దిలీప్, జె శ్రీధర్, ఆర్ రిషి గార్లు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## నందిపాడు గుత్తి కోయ గూడెంలో ఎస్పై రాజు జన్మదిన వేడుకలు

**- గుత్తికోయ కుటుంబాలకు వస్త్రాల పంపిణీ**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు వెంకటాపూర్మండలంలోని నందిపాడు గుత్తికోయగూడెంలో ఆదివారం వెంకటాపూర్ ఎస్పై చల్ల రాజు జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యుల తో జరుపుకున్నారు. గుత్తి కోయ కుటుంబాలకు ఎస్పై చల్ల రాజు జన్మదిన వేడుక సందర్భంగా ఎస్పై చల్ల రాజు కుటుంబ సభ్యులతో కలిసి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఎస్పై చల్ల రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని గుత్తి కోయ కుటుంబాలు పిల్లలతో మమేకమయ్యారు. ఆత్మీయతతో ఎస్పై వారితో కలిసి పోయారు. ఈ సందర్భంగా ఎస్పై చల్ల రాజు వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుత్తికోయ గూడెం ప్రజలు జన్మదిన వేడుక కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ ఘాతానికి గురైన అసవత్ బాలు ను ప్రభుత్వం ఆదుకోవాలి

**- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. విద్యుత్ షాక్ కి గురైన ఔట్సోర్సింగ్ హెల్పర్ అసావత్ బాలోజి..**

**- విద్యుత్ అధికారులను వెంటనే ఉద్యోగాల నుండి తొలగించాలి- కుంటుబ సభ్యులు, రైతులు, గ్రామస్తుల డిమాండ్**



**పర్వతగిరి,జూన్ 22 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలో ఏనుగల్లు ఎన్ జి తండా వాసి అయిన అసావత్ బాలోజి (32) తండ్రి నరసింహ 2012 సంవత్సరం నుండి ఔట్సోర్సింగ్ హెల్పర్ గా పని చేస్తున్నాడు విద్యుత్ పనులు చేయడానికి పిలిపించి 11కేవీ ఓల్టేజ్ గల విద్యుత్ పోల్స్ పై అన్ మాన్ అయినటువంటి అసవత్ బాలోజి నీ కరెంట్ స్తంభాలపై ఎక్కించి అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ, ఎల్సి తీసుకోకుండా వ్యవసాయ రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు అసిస్టెంట్ లైన్మెన్ నిశాంత్ అవుట్సోర్సింగ్ ఉద్యోగి అయినటువంటి బాలుని చరవాణి ద్వారా పలుమార్లు పిలిస్తే నాపై అధికారి సమాచారం ఇచ్చారని ఉద్దేశంతో సంబంధిత రైతుల ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లారు. దురుద్దేశం లో ఉన్నటువంటి అసిస్టెంట్ లైన్మెన్ నిశాంత్ ఎల్ సి తీసుకోలేదు అని కనీస సమాచారం బాలుకి తెలియకుండా మరమ్మతుల నిమిత్తం ట్రాన్స్ఫార్మర్ ఎక్కించారు. పై అధికారి నిశాంత్ పై నమ్మకంతో మరమ్మత్తుల నిమిత్తం పైకి ఎక్కిన అసావత్ బాలోజి ప్రమాదానికి గురయ్యాడనీ స్థానిక రైతులు ఆరోపించారు. ప్రమాదానికి గురైన వెంటనే బాలోజీ కుటుంబ సభ్యులు చారవాని ద్వారా తెలియజేశారు. స్పందించిన స్థానికులు వెంటనే అసావత్ బాలు నీ వెంటనే 108 వాహనంలో వరంగల్ ఎంజి ఎం ఆసుపత్రి కి తీసుకెళ్లారు. తదుపరి వెంటనే గార్డియన్ ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ కి తీసుకువెళ్లారు తదుపరి మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యులు తీవ్రంగా గాయపడినందున అతని రెండు కాళ్ళు శాశ్వతంగా తీసివేశారు. కుడి చేతి కి కూడా తీవ్రంగా గాయం అయిందని మెరుగు పడకపోతే ఆ చేతిని కూడా తీసివేయాలనీ యశోద వైద్యులు తెలిపారని వారి కుటుంబ సభ్యుల సమాచారం. ఈ ప్రమాదానికి కారణమైన విద్యుత్ అధికారులు అయినటువంటి ఎ డి తిరుపతి, ఎఈ విజయ్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు లపై అధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులతో సంబంధిత రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేసారు. ప్రభుత్వం బాలు ఆరోగ్య ఖర్చులు భరించి, ఆయనకు కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ప్రస్తుతం ఆరోగ్య ఖర్చులు నిమిత్తం ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించాలని వేడుకున్నారు.

**అప్పట్లో జూనియర్ లైన్మెన్.. ఇప్పుడు అసిస్టెంట్ లైన్మెన్ ఒక్కరే:** గత సంవత్సరం నవంబర్ 5వ తేదీన చౌటపల్లి సబ్స్టేషన్ పరిధిలో అదే గ్రామానికి చెందిన ఓ రైతు దగ్గర అకాల గాలివానకు చెట్టు విరిగి పడి కూలిన కరెంటు పోలును ప్రభుత్వపరంగా విద్యుత్ అధికారులు ఉచితంగా అందించవలసిన పోలుకు అప్పట్లో జూనియర్ లైన్మెన్ విధులు నిర్వహిస్తున్న నిశాంత్ అక్రమంగా డబ్బులు వాసులు చేశాడు అని ఆరోపించిన విషయమ్మై పలు పత్రికల్లో ప్రచురించిన సందర్భంగా స్పందించిన ఎడి తిరుపతి అధికారులను మెప్పించడమే కాకుండా అక్రమానికి పాల్పడిన జెఎల్ఎం కు ఏఎల్ఎం గా ప్రమోషన్ ఇప్పించి అందరిని మెప్పించారు. గతంలో కూడా పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిశాంత్ ప్రస్తుతం మరో ప్రాంతంలో ప్రముఖ పాత్ర వహించిన అవుట్సోర్సింగ్ బేసిక్ చౌటపల్లి సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న బాలు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడానికి ముఖ్య కారణమైన వ్యక్తి నిశాంత్ అని తెలియడంతో అధికారులపై గ్రామస్తులు కుటుంబ సభ్యులు రైతులు మండిపడ్డారు.

**విద్యుత్ ఘాతానికి గురైన బాలు భార్య మాట్లాడుతూ:**
తన భర్త చావు బ్రతుకుల్లో ఉన్నారని ఈ దుస్థితికి కారణమైన ప్రధాన వ్యక్తి చౌటపెల్లి సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎల్ఎం వడ్డీ నిశాంత్ ఎల్ సి తీసుకోకుండా నా భర్తను ట్రాన్స్ఫార్మర్ ఎక్కించడమే కారణమని ఆరోపించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన భర్తకి రెండు కాళ్లు శాశ్వతంగా తొలగించారని వైద్యులు తెలిపారు. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారని ఈ ఘటనకు కారకులైన అధికారులపై చర్చ పరమైన చర్యలు తీసుకొని మా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

# "వరంగల్-కొత్తగూడేం" ఆర్టీసీ బస్సు సర్వీసు పున:ప్రారంభం

**-ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ డిఎం దరంసింగ్ ఏసీపీ సురేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచులు కాంగ్రెస్ నాయకులు**





**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి):** వరంగల్‌జిల్లాపరకాలనియోజకవర్గపరిధిలోనివరంగల్‌నుండివయ ాఖిలావరంగల్,స్థంభంపల్లి,వెంకటాపురం,కాట్రపల్లి,సంగెం,తివ్మాపురం మీదుగా కొత్తగూడెం వరకు ఆర్టీసీ బస్ సర్వీస్‌ను హన్మకొండ డిపో మేనేజర్ దరంసింగ్ ఏసీపీ సురేందర్ తో కలిసి ప్రారంభించారు.ముందుగా గ్రామపంచాయితీ ముందు పంచాయితీ కార్యదర్శి రంజిత్ ఏసీపీ సురేందర్ తో కలిసి డీఎం ప్రత్యేక పూజలు చేసి, బస్ సర్వీస్‌ను ప్రారంభించారు.అనంతరం గ్రామం నుండి గాంధీనగర్ క్రాస్ వరకు స్థానిక అధికారులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి బస్‌లో ప్రయాణించారు.కొత్తగూడెం గ్రామానికి ఆర్టీసి బస్సు చాలా రోజుల తర్వాత రావడంతో తెలంగాణ ఆర్టీసీ చెర్మన్ సజ్జనార్ సహకారం,ఏసీపీ సురేందర్ కృషితో బస్సు రావడం జరిగిందని,కొత్తగూడెం గ్రామానికి బస్సు రావడానికి కృషి చేసిన ఏసీపీ సురేందర్ కు స్థానిక మాజీ సర్పంచ్లు వాసం రజిత-సాంబయ్య,వాసం సురేష్ బాబు,ఎనపోతుల సాంబయ్య,విజయ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి చేరాలు యాదవ్,ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వాసం సాంబయ్య(డీలర్),వాసం బిక్షపతి,దడిగేల రామస్వామి,వాసం సారంగపాణి,దడిగేల హరిబాబు,రాజీవ్ రాజు రాజేందర్,సతీష్,వెంకటేష్,వర్ధరాజు,గణేష్,దేవరాజు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాదవరెడ్డి,అధికార ప్రతినిధి రమేష్,మండల సమన్వయ సమితి సభ్యులు కందగట్ల నరహరి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహ్మద్ పాషా,మాజీ ఎంపిటీసీ కాగితాల జగన్నాదాచారి,మాజీ సర్పంచ్ మాదినేని రాంరెడ్డి,తిమ్మాపురం గ్రామ అధ్యక్షులు సారంగపాణి,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబ సభ్యుల కు 50 కేజీల బియ్యం పంపిణీ.

**కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నే బోయిన రమేష్ యాదవ్**

**చెన్నారావుపేట జూన్22( ప్రజా జ్యోతి):** మృతురాలి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు..వివరాల్లోకి వెళితే చెన్నారావుపేట ఎస్సీ కాలనీకి చెందిన కొంకటి రవి భార్య కొంకటి కట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.. గ్రామస్తులతో ద్వారా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రమేష్ యాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందించారు..అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సాంభూతి వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బర్ల దేవదాస్ కొంకటి రమేష్ గ్రామస్తులు కన్నం ప్రభాకర్ చిలుక నర్సయ్య బొమ్మకంటి పోశాలు టేకుల కుమారస్వామి



బొమ్మకంటి సాంబయ్య చిలువేరు యాకూబ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# జల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ

**- అధ్యక్షుడిగా ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షులుగా తుమ్మేటి సుభాష్**

**చెన్నారావుపేట జూన్ 22(ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది అధ్యక్షునిగా ఎడ్ల సునీల్ ఉపాధ్యక్షుడిగా తుమ్మేటి సుభాష్ ప్రధాన కార్యదర్శిగా మెండే విజేందర్, కోశాధికారిగా కస్తూరి వీరన్న, క్యాషియర్ గా పిల్లల వీరన్న, సలహాదారులుగా రొట్టె జంపయ్య, సముద్రాల సుధాకర్, నూనె భాస్కర్, నూనె సాంబయ్య, కస్తూరి వెంకటేశ్వర్లు,నూనె శ్రీను, నూనె



వాసుదేవ్ మరియు కార్యవర్గ సభ్యులు నూనె దామోదర్, పోలిశెట్టి సతీష్ మెండే స్వామి,మర్రి సురేష్, గందే నాగులు, ఆకుల మహేష్ ,నూనె నాగరాజు, పోలిశెట్టి దేవేందర్ లను గౌరవ అధ్యక్షులుగా సముద్రాల బిక్షపతిని ఎన్నుకోవడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలి

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**



**బయ్యారం,,జూన్ 22. ప్రజా జ్యోతిః** ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బయ్యారం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ మోడీ ప్రభుత్వ పాలన పనితీరుపై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

# మైలారం మాజీ వార్డు సభ్యులు రాజు ను పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ,జూన్ 22, ప్రజా జ్యోతిః**రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోమాజీ వార్డ్ నెంబర్ పరుపాటి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసేనఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, ఐత రామ్ చందరు, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, చందు లక్ష్మన్, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ జన్మదిన వేడుకలు



**రాయపర్తి, జూన్ 22, ప్రజా జ్యోతిః** రాయపర్తి గ్రామం బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ జన్మదినం సందర్భంగా ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలోశాలువా తో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపినరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.మరియు మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. పిఎసిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి,ఈ కార్యక్రమం లో కొండూరు తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పూస మధు, గరికపాడు మాజీ సర్పంచ్ , మండల పార్టీ నాయకులు ఉబ్బని సింహాద్రి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్బర్, ఎల్ల స్వామి, ఎస్టీ సెల్ సురేందర్ రాథోడ్ , తిరుమలయ్య పెల్లి తాజా మాజీ సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్, ఎండి యూసఫ్ నాగపురి సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికులా పని చేసి బి ఆర్ఎస్ పార్టీ జెండాల ఎగురవేయాలి

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ,జూన్ 22, ప్రజా జ్యోతిః**

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులుఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ ఇంచార్జి ఎలమంచ శ్రీనివాస్



రెడ్డి, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, చందు లక్ష్మణ్, గారే నరేష్,స్థానిక నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబాలకు అండగా ఉంటా

### -పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి):**

మృతిచెందిన కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉండి ఆదుకుంటానని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం రోజున సంగెం మండలంలో మృతిచెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి పార్థివదేహాలకు పూలమాల వేసి నివాళీర్పించారు.సంగెం:సంగెం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుడు అప్పే నాగార్జున శర్మ తండ్రి శ్రీ సంగమేశ్వరస్వామి ఆలయ అర్చకులు అప్పే నాగేశ్వరప్రసాద్ శర్మ శనివారం రోజున అకాల మరణం చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.అదేవిధంగా ఇదే గ్రామనికి చెందిన మేదరి స్వాగత్(సన్నీ) పార్థీవ దేహాన్ని సందర్శించి మాజీ ఎమ్మెల్యే నివాళులు అర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మృతుల కుటుంబాలకు ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.వెంకటాపురం:మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి రాజారెడ్డి అకాల మరణం చెందగా వారి పార్థివదేహాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబసభ్యులను ఓదార్చి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## "ఫోటో ఎక్సిబిషన్"..కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు



**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి):**

వికసిత్ భారత్ అమృత్ కాల్ సేవా సుపరిపాలన మోడీ ప్రభుత్వం పదకొండు సంవత్సరాలు,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా ఆదివారం రోజున ఇంపీరియల్ గార్డెన్ సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎక్సబిషన్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని సన్మానించారు.పగడాల వెంట జిల్లా కార్యదర్శి కూతురు రాజు,మాజీ ఎంపిటీసీ దేశినేని యాదగిరిరావు,పిట్టల రమేష్,దండు సురేష్,నిరటి రాజు ఉన్నారు.



## అవసరార్థులకు అండగా నిలవాలి



**తొర్రూరు, జూన్ 22 ( ప్రజా జ్యోతి ):**

సమాజంలో అవసరార్థులకు లయన్స్ క్లబ్ లు అండగా నిలిచి సామాజిక కార్యక్రమాల నిర్వహణతో అందరి ఆదరణ పొందుతుందని లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు.2025-2026 సంవత్సరానికి సేవా తరుణి నూతన అధ్యక్షురాలిగా తుమ్మూరు శ్రీదేవి రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా కూన పద్మావతి,కోశాధికారి వేముల మంజుల తో పాటు కార్యవర్గ ప్రతినిధులచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న తరుణంలో తొర్రూరులో సేవా తరుణి క్లబ్ పేరున అతివలంత కలిసి ఉత్తమ సేవలు అందిస్తూ ఎన్నో రకాల సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు సేవ చేయాలన్న ప్రధాన సంకల్పంతో సేవా తరుణి ప్రతి ఏటా నిర్వహిస్తున్న కార్యక్రమాలు జిల్లాలోనే అనేక క్లబ్ లకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.ఇంటర్నేషనల్ యన్స్ క్లబ్,జిల్లా గవర్నర్ నిర్దేశించిన కార్యక్రమాలను ఈ ఏడాది నూతన కార్యవర్గం సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.నూతన అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ సేవా తరుణి పూర్వ కార్యవర్గాలు నిర్వహించిన కార్యక్రమాల పరంపరను కొనసాగిస్తూ మరింత సేవలను విస్తృత పరుస్తామని చెప్పారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి కనీస విద్యా అవసరాలను తీర్చే దిశగా కార్యచరణ రూపొందించుకొని జిల్లా, లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు, పూర్వ గవర్నర్లు, క్లబ్ పూర్వ బాధ్యులు, సభ్యుల సహకారంతో కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.క్లబ్ పక్షాన శాశ్వత ప్రాజెక్టు నిర్మాణం,నిర్వహణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు.క్లబ్ ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.క్లబ్ తక్షణ పూర్వ అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్.సుధాకర్ రెడ్డి, పి. హరికిషన్ రెడ్డి, పూర్వ గవర్నర్లు డాక్టర్ కే. రవీందర్ రెడ్డి, టి. లక్ష్మీ నరసింహారావు, కన్నా పరశురాములు, జిల్లా బాధ్యులు సిహెచ్. రఘునాథరెడ్డి, డాక్టర్ వి. శారద, ఆర్. వెంకన్న, డాక్టర్ పి. కిరణ్ కుమార్, రేపూరి రమణారెడ్డి, డాక్టర్ సురేష్ గారు,చంద్రగిరి ప్రసాద్, అజిత్, రాజమౌళి, రీజియన్ చైర్మన్ డి. సురేష్, రాజేశ్వరి, ఉషా మూర్తి, పెద్ది రేవతి, సంయుక్త,జోన్ చైర్మన్లు ఆర్. శ్రీదేవి, వి. దీప, క్లబ్ ప్రతినిధులు డాక్టర్ ఎస్. నాగవాణి, పి. రజిత, వి. శైలజ, ఏ.రాధిక, ఎం.మణి, రేణుకా దేవి,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## హేమాచల క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

**మంగపేట, జూన్ 22 (ప్రజాజ్యోతి).**



రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ఆదివారం రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం సందర్భంగా జరిగే తైలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి వారి మహిమల గురించి భక్తులకు వివరించారు.

# కడారి సూరయ్య ఎల్లుగ్గార్ రంగంపేట గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి

**-మాజీ ఎంపిటీసీ జనగాం పద్మ-శ్రీనివాస్ గౌడ్**



**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి):** మండలంలోని ఎల్గుర్ రంగంపేట గ్రామానికి చెందిన కడారి సురయ్య చేసిన మానవతా సేవలు గ్రామ అభివృద్ధికి అందించిన సహకారం అందరికీ ప్రేరణగా నిలుస్తాయని మాజీ ఎంపిటీసీ జనగాం పద్మ-శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం రోజున సురయ్య మొదటి వర్ధంతి వేడుకలో పాల్గొజి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ జనగాం పద్మ శ్రీనివాస్ గౌడ్ బందెల రమేశ్ బాబు బెజ్జంకి వీరస్వామి అంకేశ్వరపు సతీష్ సూరయ్య కుటుంబసభ్యులు పాల్గొని సూరయ్య సేవలను,ఆయన విలువైన సలహాలు,గ్రామానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.కుటుంబ సభ్యులు,బంధువులు,స్నేహితులు గ్రామ ముఖ్యులు పాల్గొని ఆయన జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఉన్నారు.

# గురుకుల పాఠశాలలో అసిస్టెంట్ కేర్ టేకర్లను తొలగించడం పై ధర్నా



**భీమదేవరపల్లి జూన్ 22 ప్రజా జ్యోతి...** గురుకుల పాఠశాలలలో పని చేసిన అసిస్టెంట్ కేర్ టేకర్లను అకస్మాత్తుగా విధుల నుంచి తొలగించడం సరియైనది కాదని పార్నందుల జయేందర్, తెలంగాణ ఉద్యమకారుడిని. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో పని చేసిన అసిస్టెంట్ కేర్ టేకర్లను అకస్మాత్తుగా విధుల నుంచి తొలగించడం పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అన్యాయంపై రాష్ట్రవ్యాప్తంగా స్పందనను చెల్లించేందుకు, ఈనెల 25న బుధవారం రోజున హైదరాబాద్ ఇంద్రపార్క్ ధర్నాచౌక్‌లో భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అన్నారు.ఈ అంశాన్ని ప్రజలకు సమాజానికి వెలుగులోకి తేవడంలో మీ పాత్ర అమూల్యమైనది అన్నారు. 1)రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకుల పాఠశాలలో తొలగించినటువంటి అసిస్టెంట్ కే టేకర్లను విధుల్లోకి తీసుకోవాలి,3) నియోజవర్గానికి ఒకటి చొప్పున మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను కోహెడ మండలం తంగాలపల్లి లో కాకుండా భీ వం దే వ ర ప ల్లి లో మండలంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జీ4)భీమదేవరపల్లి మండలంలో ఉన్నటువంటి నాయకులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి5)భీమదేవరపల్లి మండలం అభివృద్ధిలో వెనుకబడింది దీనిని మంత్రి పట్టించుకోవడం లేదు ప్రజల ఓట్లు కావాలి కానీ ఇక్కడ అభివృద్ధి పట్టించుకోని మంత్రి రాజీనామా చేయాలి అన్నారు.

# దరఖాస్తుల వెల్లువ

**వరంగల్, జూన్ 22:** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకు వచ్చిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. ఈనెల 3వ తేదీ నుంచి 16వ తేదీ వరకు గ్రామాల్లో సదస్సులు నిర్వహించగా 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా పైలట్ మండలం బుగ్గారం మినహా మిగిలిన మండలాల్లో 37,931 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కొన్ని మాత్రమే ఇప్పటివరకు ఆన్‌లైన్ అయ్యాయి. కాగా భూ భారతి అమలు కోసం సర్వేయర్ల శిక్షణ కొనసాగుతోంది. భూ భారతి అమలు కోసం గ్రామ పరిపాలన అధికారుల నియామకం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా పూర్వ వీఆర్‌వో, వీఆర్‌ఏలకు అవకాశం కల్పించి గత నెల 25న రాత పరీక్ష నిర్వహించింది. 149 మంది అభ్యర్థులకు గాను 142 మంది పరీక్షకు హాజరయ్యారు. కాగా ఇందులో అర్హత సాధించిన వారికి ఇప్పటివరకు నియామక పత్రాలు అందించలేదు.

**ఆన్‌లైన్ తర్వాత ప్రక్రియ..**

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్ అయిన తర్వాత ఆర్జీల ఆధారంగా ఇరుగు పొరుగు రైతులకు నోటీసులు ఇచ్చి సర్వేయర్లు సర్వే చేస్తారు. ఆ తర్వాత తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ లాగిన్‌లో సమాచారం ఉంటుంది. తహసీల్దార్, ఆర్డీవోలకు కూడా డిజిటల్ సంతకం అవకాశం ఇచ్చారు. అన్నీ సవ్యంగా ఉంటే పాస్ పుస్తకంతో పాటు మ్యాప్ కూడా ఇవ్వనున్నారు. దరఖాస్తులను రెవెన్యూ సిబ్బంది ఏ రోజుకారోజు కలెక్టర్‌కు నివేదించారు. సమస్యల వారీగా నివేదిక రూపొందించి సీసీఎల్‌ఏకు పంపించారు. సదస్సుల్లో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని పర్యవేక్షించారు. రెవెన్యూ సదస్సుల్లో అత్యధికంగా మిస్సింగ్ సర్వే నంబర్లకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయి. పాస్ పుస్తకాల్లో భూముల సర్వే నంబర్లు లేకపోవడంపై రైతులు దరఖాస్తు చేశారు. అలాగే భూములను హోల్డ్‌లో పెట్టారని, వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని పలు గ్రామాల్లో రైతులు మొరపెట్టుకున్నారు. వీటితో పాటు వారసత్వం, అసైన్డ్, సర్వే నంబర్లు, భూ యజమాని, తండ్రి పేరు, కులం, లింగం, ఆధార్ నంబర్ల తప్పులు, పాస్ పుస్తకాల్లో భూములు ఎక్కలేదని, మ్యూటేషన్, డిజిటల్ సంతకం కాలేదని తదితర సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగా సాదా బైనామాల దరఖాస్తులు కూడా ఎక్కువగా వచ్చాయి. భూ భారతి చట్టం అమలులో భాగంగా సర్వేయర్ల సంఖ్య తక్కువగా ఉండడంతో ప్రభుత్వం కొత్తగా సర్వేయర్లకు అవకాశం కల్పించింది. జిల్లాలో కేవలం 18 మంది సర్వేయర్లు ఉన్నారు. జిల్లాలో ఉన్న లైసెన్స్ సర్వేయర్లకు అవకాశం కల్పించగా మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో 297 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో మొదటి బ్యాచ్ శిక్షణ కోసం 156 మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో 8 మంది అభ్యర్థులు రిపోర్టు చేయకపోవడంతో 148 మందికి శిక్షణ ఇస్తున్నారు. వారికి గత నెల 26వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభం కాగా జూలై 26వ తేదీ వరకు శిక్షణ పూర్తవుతుంది. రెండో బ్యాచ్‌లో 141 మంది అభ్యర్థులకు జూలై 27వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభించడానికి అధికారులు నిర్ణయించారు. అన్ని అర్హతలు సాధిస్తే లైసెన్స్‌లు జారీ అవుతాయని అధికారులు అంటున్నారు. జిల్లాలో భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను సమస్యల వారీగా వేరు చేసి ఆన్‌లైన్ చేస్తున్నాం. ఇప్పటికే సగం దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తయింది. సంబంధిత రైతులకు నోటీసులు ఇచ్చి విచారణ తదుపరి దరఖాస్తులను పరిష్కరిస్తాం. భూ భారతి సదస్సుల్లో వచ్చిన ప్రతీ దరఖాస్తును ఆగస్టు 15లోపు దరఖాస్తుల పరిష్కారం కాని, తిరస్కరణ కానీ పూర్తి చేస్తాం. సర్వేయర్ల సమస్య ఉన్నప్పటికీ వీటికి సంబంధం లేని దరఖాస్తులను ముందుగా పరిష్కరిస్తాం. శిక్షణ పూర్తి చేసుకుంటున్న లైసెన్స్ సర్వేయర్లు, ఇప్పటివరకు అందుబాటులో ఉన్న సర్వేయర్ల సేవలను వినియోగించుకుంటాం.

# అధైర్యపడొద్దు అండగా ఉంటా

**-బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్**



**సంగెం,(గీసుగొండ),జూన్22(ప్రజాజ్యోతి):** మృతిచెందిన కుటుంబసభ్యులు ఎవరు కూడా అధైర్యపడొద్దు అండగా ఉంటానని బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు.ఆదివారం రోజున గీసుగొండ మండలంలోని ఎల్కుర్తి గ్రామానికి చెందిన బోయిని నరసయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చొక్కాం శ్రీనివాస్,సంగెం మండల అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం),ఉపాధ్యక్షురాలు గట్ల రాణి బూత్ అధ్యక్షుడు గాదం శ్యామ్ మండల సీనియర్ నాయకుడు కత్తి వెంకన్న మండల కార్యదర్శి కందికొండ ప్రదీప్ఆరేపల్లి బూత్ అధ్యక్షుడు తుమ్మనపల్లి వంశీ తిప్పార ప్రశాంత్ తిప్పారపు అజయ్ పేరువాళ్ళ వినయ్ బుసారి తిరుపతి మోటం విజయ్ ఏంబాడీ రాజశేఖర్ మండల ఉపాధ్యక్షుడు తుమ్మనపల్లి శంకర్రావు మండల కోశాధికారి కొంట్ర తిరుపతిరెడ్డి గట్ల బిక్షపతి నల్లబెల్లి గ్రామం భూత్ అధ్యక్షులు నిరటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం మాజీ సర్పంచ్ బాబు కుమారుడు అభినయ్ ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి):** కొద్దిరోజుల క్రితం రోడ్డుప్రమాదంలో గాయపడి హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగెం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,సంగెం మాజీ సర్పంచి గుండేటి బాబు కుమారుడు అభినయ్ ని ఆదివారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా అభినయ్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య



**హసన్ పర్తి, జూన్-22(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలో పల్లకొండ రాకేష్ (32)అనేయువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పల్లకొండ రాకేష్ కు గతంలో జరిగిన ప్రమాద సంఘటనలో కుడికాలు తీసివేశారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు తోడు కావడంతో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఆదివారం తెల్లవారుజామున ఇంటి ముందున్న మామిడి చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహన్ని ఎంజిఎంకు తరలించారు. మృతునికి బార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. హసన్ పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.